TS-27-0016491

ప్రజా పక్షం.. ప్రజా గొంతు..


జయ జయహే
# సూర్యోదయం

| హైదరాబాద్ | సంపుటి -2 | సంచిక -144 | పేజీలు : 8 | ఎడిటర్ : శివకృష్ణ | సోమవారం 7 సెప్టెంబర్ 2026 | వెల : 4/- |
|---|---|---|---|---|---|---|

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న సూర్యోదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 9515342857




# జనాల్లోకి జై కొట్టు
# నినాదం

రానున్న ఏ ఎన్నికల్లోనైనా యువత ఓటర్లను ఆకట్టుకోవాలన్న లక్ష్యంగా జనసేన

దేశ వ్యాప్తంగా జెన్ జీ ఫీవర్ అన్ని రాజకీయ పార్టీలను పట్టిపీడిస్తుంది

జైకొట్టు నినాదంతో... జనసేన పార్టీ యువతను, ముఖ్యంగా 'జెన్-జీ' ని ఆకట్టుకోవడానికి ప్రత్యేక వ్యూహాలతో ముందుకు వెళ్తోంది.

యువత అండగా నిలిస్తే విజయం నల్లేరు మీద నడకేనని భావిస్తున్నారు

ఇలాగే తన వైఖరిని కొనసాగిస్తే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నూ జనసేనకు కూటమిలో పొత్తులో భాగంగా అత్యధిక స్థానాలను పొందవచ్చు.

విజయవాడ

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ యువ ఓటర్లపై కన్నేశారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రమే కాదు.. రానున్న ఏ ఎన్నికల్లోనైనా యువత ఓటర్లను ఆకట్టుకోవాలన్న లక్ష్యంగా జనసేన పనిని ప్రారంభించింది. ఇందులో భాగంగా జనసేన యువజన విభాగాన్ని ఆర్భాటంగా పవన్ కల్యాణ్ పుట్టిన రోజు నాడు ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా జెన్ జీ ఫీవర్ అన్ని రాజకీయ పార్టీలను పట్టిపీడిస్తుంది. అందులో భాగంగా జనసేన కూడా యువత ఓట్ల కోసం వేట ప్రారంభించింది. పవన్ కల్యాణ్ పై గత రెండేళ్ల నుంచి ఎలాంటి అవినీతి ముద్ర పడలేదు. ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను - మిగతా3లో



## 2040 వరకు తెలంగాణలో
# కాంగ్రెస్‌దే అధికారం



- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన మధ్య తేడాపై చర్చకు సిద్ధమన్న మహేశ్ గౌడ్
- కేటీఆర్ సోషల్ మీడియాలో క్షణికానందం పొందుతున్నారని ఎద్దేవా
- తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క వాడిపోయిందని వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలంటూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధర్నాలో మాట్లాడిన ఆయన, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గానికి మధ్య తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ఎస్ నాయకులకు ఆ సవాల్‌ను స్వీకరించే ధైర్యం ఉందా? అని నిలదీశారు. గతంలో కేసీఆర్ చేసిన కొండంత అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. కేటీఆర్ కేవలం సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, ఆయన చదువుకున్నప్పటికీ సంస్కారం లేని రీతిలో ప్రవర్తిస్తున్నారని మహేశ్ గౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, పూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులను గౌరవించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసం ఫామ్‌హౌస్‌కే - మిగతా3లో

## హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..

- హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు
- అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి
- వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరమని పిలుపు
- సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు





## ఇండోనేషియాలో అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలు..

- విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం
- జకార్తాను కమ్మేసిన బూడిద మేఘాలు
- 300కు పైగా విమాన సర్వీసులు రద్దు
- వేలాది అడుగుల ఎత్తుకు ఎగిసిపడుతున్న బూడిద, ధూళి

# త్వరలో పాదయాత్ర చేస్తా

- అసెంబ్లీకి రావాలో, వద్దో మీరే చెప్పండి
- స్పీకర్ పక్షపాత వైఖరి చూపిస్తే ఎండగట్టాలి
- ప్రతిపక్షంలో ఉన్న మనకు సంఖ్యాబలమే ముఖ్యం
- ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది.
- త్వరలో లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతలు ప్రాజెక్టుల దగ్గరికి వెళ్దాం



ఎర్రవల్లి

కాంగ్రెస్ 1,000 రోజుల పాలన అట్టర్‌ప్లాప్ అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కేసీఆర్ మాట్లాడి, పార??టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన అని చెప్పారు. కాంగ్రెస్‌కు నూకలు చెల్లాయని అర్థమైపోయిందని, అందుకే ఆ పార్టీ నేతలు దోపిడీ చేస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలని చెప్పారు.

"త్వరలో పాదయాత్ర చేస్తాను. నేను అసెంబ్లీకి రావాలో, వద్దో మీరే చెప్పండి. శాసనసభ, శాసన మండలిలో జరిగే ప్రతి చర్చలో మాట??లాడాలి. స్పీకర్ పక్షపాత వైఖరి చూపిస్తే ఎండగట్టాలి. ప్రతిపక్షంలో ఉన్న మనకు సంఖ్యాబలమే ముఖ్యం. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఆ విషయం అసెంబ్లీలో చెప్పే బాధ్యత ప్రతిపక్ష ఎమ్మెల్యే లుగా తీసుకోవాలి. ఉభయ సభలలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. పాలన చేతగాక బూతులు మాట్లాడుతున్నారు" అని కేసీఆర్ అన్నారు.

## ఏపీలోని ఏడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



- ఏపీలో రాబోయే 3 గంటల్లో ఈ జిల్లాల్లో పిడుగులతో భారీవర్షాలు
- మరో 3 గంటల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాల హెచ్చరిక
- గంటకు 50 నుంచి 60 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు
- ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచన

ప్రజా పక్షం.. జయ జయహే సూర్యోదయం ప్రజా గొంతు..
https://suryodhayam.com/
https://epaper.suryodhayam.com/
MANA SHOW
సోమవారం
7 సెప్టెంబర్
2026

# ఘనంగా 3K రన్ - రన్ ఫర్ నేచర్" సీజన్-2







**సూర్యోదయం న్యూస్ : పటాన్‌చేరు 07 సెప్టెంబర్ 2026**

కాలుష్యరహిత పటాన్‌చెరు లక్ష్యంగా వీణ= ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "3ఖ రన్ -- పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు సీజన్–2 -- రన్ ఫర్ నేచర్" కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.
జీూ ఫార్మ్, ాా== సర్వీస్ రోడ్ సమీపంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. యువత, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు, సీనియర్ సిటిజన్లు, పరిశ్రమల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ "అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా అవసరం. కాలుష్యరహిత పటాన్‌చెరు ఒక్కరి లక్ష్యం కాదు.. మనందరి సమిష్టి సంకల్పం" అన్నారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి ధ్రువపత్రాలు, మొక్కలు అందజేశారు. కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ, పరిశ్రమలు, వాలంటీర్ల, ప్రజలకు పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్ ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలి -- కాంగ్రెస్ ధర్నా

**- ఇందిరాపార్క్ వద్ద టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం**
**- ధర్నాలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6, (సూర్యోదయం ):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ప్రజల సమస్యలపై బాధ్యత వహించడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ, ఆయన వెంటనే ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతిపక్షం నిర్మాణాత్మక పాత్ర పోషించాలని, అయితే కేసీఆర్ ఆ బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమయ్యారని విమర్శించారు.ప్రజా సమస్యలపై స్పందించకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్న బీఆర్ఎస్ నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ప్రజల తరపున పో

## 1000 రోజుల కాంగ్రెస్ ప్రజా పాలనకు కుత్బుల్లాపూర్‌లో ఘనంగా సంబరాలు

**-అంబేద్కర్ నగర్ నుంచి రామకృష్ణ నగర్ వరకు భారీ ర్యాలీలిలి**
**ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం : కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6, (సూర్యోదయం ):**

కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసుకున్న 1000 రోజుల ప్రజా పాలన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.131వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ నగర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ రామకృష్ణ నగర్ చౌరస్తాలోని సురేందర్ రెడ్డి గార్డెన్స్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గత 1000 రోజులుగా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్ర పురోగతికి కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశల

## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

ప్రధాని నరేంద్ర మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీ యూనివర్సిటీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ విద్య, ఉద్యోగాలు, యువజన సంక్షేమం గురించి మాట్లాడకుండా, దానిని రాజకీయ ప్రచారంగా మార్చేశారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై రాజకీయ ముద్రలు వేస్తున్నారని విమర్శించారు. విమర్శనాత్మక ప్రశ్నలను అణచివేయడానికి, పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి విపక్షాలను కించపరిచే విశేషణాలను వాడడం ఆయనకు అలవాటుగా మారిందని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.
"ప్రధాని మోదీ– మీరు నిన్న ఢిల్లీ యూనివర్సిటీలోని ఎస్?ఆర్?సీసీని సందర్శించారు. దేశ యువత, విద్య, వారి భవిష్యత్తుపై మాట్లాడడానికి అది ఒక మంచి అవకాశం. కానీ మీరు యువత వేసే ప్రశ్నలను ఎదుర్కొనేందుకు బదులుగా, మీ ప్రసంగం కాస్త మరో రాజకీయ ప్రచారంగా మార్చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలను అణచివేయడానికి, సొంత వైఫల్యాలను దాచడానికి మీరు ప్రతిపక్షాలకు కొత్త విశేషణాలను సృష్టిస్తున్నారు. నారాజ్ ఫూఫా (కోపదారి మేనమామ), దిమాగీ నక్సల్, అర్బన్ నక్సల్, ఖాన్ మార్కెట్ గ్యాంగ్, ఆందోళనజీవి, పరాన్నజీవి ఇలా చాలా విశేషణాలు మారుతూ ఉన్నప్పటికీ, మీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు మాత్రం మారడం లేదు."

**ఈ సమస్యల గురించి మాట్లాడరేం!**

యువత రిపోర్ట్ కార్డులో పెరుగుతున్న నిరుద్యోగం, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్‌లు, ఖరీదైన విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి లాంటివి ఉన్నాయని ఖర్గే పేర్కొన్నారు. "మోదీ– మీరు అందనంత దూరంలో ఉన్నప్పుడే మీకు ప్రత్యేక పరిచయ కార్యక్రమం అవసరం అవుతుంది. మోదీ తన రిపోర్టు కార్డు చూపించారు. దేశ యువత కూడా తన రిపోర్టు కార్డుతో సిద్ధంగా ఉంది. ఆ రిపోర్టు కార్డులో నిరుద్యోగం, ఏళ్ల తరబడి నిలిచిపోయిన ప్రభుత్వ నియామకాలు, పేపర్ లీక్?లతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులు, రోజురోజుకూ ఖరీదు అవుతున్న విద్య, తగ్గిపోతున్న స్కాలర్‌షిప్ అవకాశాలు, యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిపై పెరుగుతున్న ఒత్తిడి మొదలైనవి ఉన్నాయి. అందుకే విద్యార్థుల గొంతుక వినండి. సమస్యను పక్కదారి పట్టించడం వల్ల అవి పరిష్కారం కావు" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## విద్యార్థుల గొంతు వినండి

మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థుల సమస్యలకు కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామక ప్రక్రియ కాదని, మొత్తం వ్యవస్థపై వారికి నమ్మకం దెబ్బతినడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల గొంతు విని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే 'ఛత్రోం కీ గూంజ్' (విద్యార్థుల ప్రతిధ్వని) మరింత బిగ్గరగా వినిపిస్తుందని హెచ్చరించారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఆదివారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.
మహారాష్ట్రలో విద్యార్థులు శాంతియుతంగా నిరసనలు చేపడుతున్నారని రాహుల్ గాంధీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. పరీక్షలు, ఉద్యోగ నియామకాల్లో ఎదురవుతున్న సమస్యలతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇది ఒక్క అంశానికి పరిమితమైన సమస్య కాదని, విద్యా వ్యవస్థ, నియామక ప్రక్రియ, ప్రభుత్వ సంస్థలపై విద్యార్థుల్లో నమ్మకం సన్నగిల్లిందని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని రాహుల్ ఆరోపించారు. పేపర్ లీకులు, నియామకాలు నిలిచిపోవడం వంటి అంశాలు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా విద్యా ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయని, హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేవని విమర్శించారు. హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, నాణ్యత లేని ఆహారం వంటి సమస్యలను కూడా ఆయన ప్రస్తావించారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ)లోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు.
"మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. దీనికి కారణం కేవలం ఒక పరీక్ష లేదా నియామకం కాదు. మొత్తం వ్యవస్థపై పూర్తిగా దెబ్బతిన్న విశ్వాసమే. కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా, ప్రతి విద్యార్థి బీజేపీ పాలన వల్ల బాధపడుతున్నారు. పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలు, భరించలేని విద్యా ఖర్చు, హాస్టళ్లలో అమానవీయ పరిస్థితులు, విషంలాంటి ఆహారం, డీబీటీలో మోసాలు. ఇప్పుడు ఎంపీఎస్సీ వంటి రాజ్యాంగబద్ధమైన సంస్థను తమ ఆధీనంలోకి తీసుకుని, దాని విశ్వసనీయతను నాశనం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారు చేస్తున్న ప్రతి డిమాండ్ సమర్థనీయమైనదే. ప్రభుత్వం వారి గొంతు విని తక్షణ చర్యలు తీసుకోవాలి. లేకపోతే న్యాయం జరిగే వరకు విద్యార్థుల ఈ ప్రతిధ్వని మరింత బిగ్గరగా వినిపిస్తూనే ఉంటుంది"

## పేదల ఇల్లు కూల్చడం అభివృద్ధి కాదు పేదల జీవితాలను కూల్చడమే:మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6, (సూర్యోదయం ):**

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి వెంకట్రామ్ రెడ్డి నగర్ లో ఆదివారం మేడ్చల్ మల్కాజ్గిరి బిజెపి జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రబారి నందనం దివాకర్, బిజెపి ఓబీసీ మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రంగా శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బుర్ర మణికంఠ, ఎస్సీ మోర్చా నాయకులు శ్యామ్,లక్ష్మణ్ గౌడ్, దుర్గ గౌడ్, నర్సింగ్ గౌడ్,స్థానిక బిజెపి నాయకులతో కలిసి పేదల ఇల్లు కూల్చివేత కు కారణమైన వారిని పరామర్శించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటరామిరెడ్డి నగర్ లో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడంపై ప్రభుత్వం ని తీవ్రంగా ప్రశ్నించారు పేదలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి ఇళ్లను కూల్చే ముందు కనీసం నోటీసులు ఇచ్చారా పేదల కన్నీళ్లపై ఏ అభివృద్ధి నిర్మించబోతున్నారు ప్రభుత్వం పేదలకు అండగా నిలవాలి కానీ వారి ఇళ్ళను కూల్చి వారిని రోడ్డున పడేయడం కాదు ప్రభుత్వం బాధితులకు తగిన న్యాయం చేసేవరకు పోరాటం చేస్తానని తెల

## గాజులరామారంలో కోటి దీపోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**- ఆధ్యాత్మిక వైభవానికి గాజులరామారం వేదిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6, (సూర్యోదయం ):**

ఆధ్యాత్మికత, భక్తిభావం, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిర్వహించనున్న కోటి దీపోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఆదివారం ఆవిష్కరించారు.గాజులరామారంలోని చితారమ్మ ఆలయ ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ నకులేశ్వరిదేవి సిద్ధి పీఠం వారి ఆధ్వర్యంలో ఈ కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించిన కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అంతయ్య గౌడ్, ఇంద్రసేనారెడ్డి, బాలరాజ్ శ్రీ నకులేశ్వరిదేవి సిద్ధి పీఠం ప్రతినిధులు నందు పంతులు స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, మోతే శ్రీనివాస్ యాదవ్,ఆర్వ వెంకట్, ప్రభాకర్ రెడ్డి, షాకీర్,తోసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6, (సూర్యోదయం ):**

128 – చింతల్ డివిజన్ శ్రీనివాస్ నగర్ శ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట మరియు బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ముత్యపాగ నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి దాసరి వెంకటేష్, కోశాధికారి పెరుమాళ్ళ గోపాల్, సభ్యులు బాబు రావు, అర్సింగ రావు, మేకల సత్యనారాయణ, మేకల కుమార్, స్వప్న, రవీందర్, సాయిరాం రెడ్డి, మాజీ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు మక్సూద్ అలీ, ఇస్మాయిల్, శౌకత్ అలీ, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు